క్లుప్తంగా

కూర్మనాథుని సన్నిధిలో హైకోర్టు విశ్రాంత జడ్జి



కూర్మనాథున్ని చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

గార: శ్రీకూర్మంలోని కూర్మనాథున్ని విశ్రాంత హైకోర్టు జడ్జి ఎం.సీతారామమూర్తి శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా మూలవిరాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు సీహెచ్ సీతారామనృసింహాచార్యులు క్షేత్ర మహత్యాన్ని వివరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, పలువురు న్యాయమూర్తులు, ఈవో గురునాథం పాల్గొన్నారు.

చౌదరికి అభినందనలు



చౌదరి లక్ష్మణరావును సన్మానిస్తున్న న్యాయవాదులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది చౌదరి లక్ష్మణరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు ఆగూరు ఉమామహేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో కాళింగ సామాజిక వర్గానికి చెందిన సంక్షేమ సేవా సంఘానికి రాష్ట్ర మీడియా కార్యదర్శిగా చౌదరి లక్ష్మణరావు నియమితులు కావడం పట్ల శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో అఫీషియల్ రిసీవర్ ఎస్.సీతారాం, బీసీ న్యాయవాదుల అసోసియేషన్ నాయకులు కొమ్ము రమణమూర్తి, పి.లక్ష్మిపతి, బి.వి.రమణ, పి.జోగారావు, బి.అప్పలనాయుడు, ఎం.చలపతిరెడ్డి, బి.తిరుపతి రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

కల్లేపల్లిలో మట్టి నమూనాల సేకరణ



మట్టిని సేకరిస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: మండలంలోని కల్లేపల్లి గ్రామంలో మట్టి నమూనా పరీక్షలను వ్యవసాయాధికారి ఉషాకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో నాలుగు చోట్ల అర కేజీ మట్టిని సేకరించి పాలిథిన్ కవర్స్‌లో ప్యాక్ చేసి ల్యాబ్‌కు పంపించాలన్నారు. పొలంలోని జింక్ లోపంతో పాటు నత్రజని, భాస్వరం, పొటాషియం ఎంత శాతం ఉన్నాయో మట్టి పరీక్షల ద్వారా తెలుస్తాయన్నారు. వారం రోజుల్లోగా ఆన్‌లైన్‌లో మట్టి నమూనా పరీక్ష ఫలితాలు రైతుకు పంపిస్తామని, వాటి ఆధారంగా ఎరువులు, విత్తనాలు చల్లాలని సూచించారు.

వీధిదీపాలకు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ పంచాయతీలో వీధి దీపాలకు శుక్రవారం మరమ్మతులు నిర్వహించారు. పాడైనవాటి స్థానంలో కొత్త లైట్లను అమర్చారు. అలాగే గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ ముద్దాడ శంకర్ పనులను పర్యవేక్షించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ అధికారులు కోరారు. పారిశుద్ధ్యం క్షీణించకుండా యువకులు, ప్రజలు సహకరించాలని శ్రీకాకుళం డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.గోపిబాల కోరారు. మర్రివలస, జి.సిగడాం, ఎందువ, వెంకయ్యపేట, జగన్నాథవలస గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయా పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో చేపట్టుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎంపీడీవో వెంకన్నబాబు, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు. పంచాయతీ కార్యదర్శులు తులసీప్రసాద్ సాహు, పతివాడ భవాని, ఏర్నేన జ్యోతి శ్రీనివాస్, సుంకరి భారతి, పొగిరి సురేష్ ఉన్నారు.



శ్రీకాకుళం కల్చరల్: అనురాగ నిలయంలోలయోగా చేస్తున్న చిన్నారులు



గార: లైట్ హౌస్ వద్ద యోగా దినోత్సవం



శ్రీకాకుళం కల్చరల్: శాంతినగర్ కాలనీలో యోగా ప్రదర్శన



శ్రీకాకుళం కల్చరల్: బెహరా మనోవికాస కేంద్రంలో యోగా గురువు శ్రీదేవికి సత్కారం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



అరసవల్లి: శాంతిక్షేత్రం సాయిబాబా ధ్యాన మందిరంలో ఆసనం వేస్తున్న డాక్టర్ మోహన్



శ్రీకాకుళం రూరల్: గురజాడ కళాశాలలో విద్యార్థుల యోగా



ఎచ్చెర్ల : యోగాసనాలు వేస్తున్న తోటపాలెం పాఠశాల విద్యార్థులు



శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా డే

శ్రీకాకుళం కల్చరల్: యోగాతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో యోగ విన్యాసాలు నిర్వహించారు. 1500 మంది యోగసాధకులు పాల్గొని 45 నిమిషాల పాటు వివిధ యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఆయుష్‌శాఖ సీనియర్ మెడికల్ ఆఫీసర్ పి.జగదీష్, విశ్రాంత జడ్జి పప్పల జగన్నాథం, డీఈఓ వేంకటేశ్వరరావు, మెప్మా పీడీ కిరణ్, ఆర్‌ఐవో దుర్గాప్రసాద్, ఉత్తమరాజు, యువజన సర్వీసుల శాఖ సీఈవో బి.వి.ప్రసాదరావు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, ఎన్‌వైకే సమన్వయకర్త ఉజ్వల్, డీపీఆర్‌వో కె.చెన్నకేశవరావు, కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, డాక్టర్ నైటింగేల్, డాక్టర్ సీత, యోగా గురువులు మురళీ, నంబాళ్ల కల్పన, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు దేసూళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: ఐసీడీఎస్ కార్యాలయం వద్ద యోగా డే వేడుకలు



రణస్థలం: ఆదర్శపాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



లావేరు మండలం కొత్తకోటలో యోగా చేస్తున్న వేతనదారులు



ఎచ్చెర్ల క్యాంపస్:ఎచ్చెర్ల ఆర్మడు రిజర్వు మైదానంలో యోగాసనాలు వేస్తున్న పోలీసులు, కుటుంబ సభ్యులు



శ్రీకాకుళం రూరల్: జెమ్స్ కళాశాలలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు



జి.సిగడాం: మోడల్ పాఠశాలలో యోగా చేయిస్తున్న సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్:శ్రీకాకుళం ఆర్‌జీయూకేటీలో ఆసనాల్లో డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ



శ్రీకాకుళం రూరల్: యోగా డే సందర్భంగా అంబేడ్కర్ గురుకుల విద్యార్థుల ర్యాలీ



జి.సిగడాం: కేజీబీవీలో యోగా చేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం అర్బన్: జిల్లా ప్రధాన తపాలా కార్యాలయంలో యోగా వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్:ఎచ్చెర్ల వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్‌లో విద్యార్థుల ఆసనాలు



శ్రీకాకుళం అర్బన్: యోగా గురువులైన నారీమణులను సత్కరించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వరల్డ్ బుక్ రికార్డుకు బాడాన ఎంపిక



దేవభూషణరావుకు అవార్డు అందజేస్తున్న ఉపాధికల్పనాధికారి సుధారాణి

శ్రీకాకుళం అర్బన్: వరల్డ్ బుక్ రికార్డుకు విద్యా, సామాజిక, రాజకీయవేత్త లయన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు ఎంపికయ్యారు. ఈయన చేసిన విద్యా, సామాజిక, రాజకీయ సేవకులను గుర్తించి వరల్డ్‌బుక్ రికార్డు సంస్థ అధ్యక్షుడు జెన్నీఫర్ ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవభూషణరావును జిల్లా ఉపాధికల్పనాధికారి కె.సుధారాణి, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, కార్యదర్శి టెక్కం రామ్‌గోపాల్, కోశాధికారి శిల్లా మణి, భారతి, ఆంజనేయులు, యోగా రామారావు, మురళి, తంగి స్వాతి, సుధారాణి, లక్ష్మి, మాధవి శుక్రవారం అభినందించారు.

సంక్షిప్తంగా..

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



కుంకం పూజలు చేస్తున్న మహిళలు

జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామంలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారికి ముర్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

విత్తనాలు పంపిణీ



నడిమివలసలో విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మీసాల సత్యవతి అన్నారు. నడిమివలస, ఎస్.పి.ఆర్.పురం గ్రామాల్లో శుక్రవారం చేపట్టిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సర్పంచులు మీసాల సావిత్రమ్మ, కంది రమాదేవి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వ్యవసాయ సిబ్బంది యర్రా శారద, కుమరాపు సుగుణాకరరావు ఉన్నారు.

రాజరాజేశ్వరికి క్షీరాభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధి ఉమా కోటేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం, పౌర్ణమి సందర్భంగా రాజరాజేశ్వరి దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమ, పాలతో అభిషేకాలు చేశారు. మహిళ సంఘం సభ్యులు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణ చేశారు.

విజయదుర్గకు అలంకరణ



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలువీధిలో విజయదుర్గ అమ్మవారి ఆలయంలో వైశాఖమాస పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కుంకుమపూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.



పూజలందుకుంటున్న అమ్మవారు

రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

జి.సిగడాం: వెంకయ్యపేట, మర్రివలస, జి.సిగడాం గ్రామాల్లో శ్రీకాకుళం డివిజల్ పంచాయతీ అధికారి ఆర్.గోపిబాల, ఎంపీడీఓ వెంకన్నబాబు, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం పర్యటించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ఆరా తీశారు. జి.సిగడాం సచివాలయంలో రికార్డులను పరిశీలించారు.

పిడుగుపడి ఆవు మృతి



మృతి చెందిన ఆవు

రణస్థలం: పిడుగుపాటుకు ఆవు మృతి చెందింది. ఈ సంఘటన జె.ఆర్.పురం పంచాయతీ గొల్లపేటలో శుక్రవారం రాత్రి చోటుచేసుకోగా.. పిల్ల అశిరప్పడుకు చెందిన ఆవు ప్రాణాలు కోల్పోయింది. సుమారు రూ. 80 వేలు విలువ గల ఆవు మృతి చెందిడంతో యజమాని భోరున విలపిస్తున్నాడు.

స్టూడెంట్ కిట్లు పంపిణీ

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం చౌదిరి లీలావతి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, విద్యలో రాణించాలని సూచించారు. రెగ్యులర్‌గా క్లాస్‌లకు హాజరు కావాలన్నారు. స్థానిక నాయకులు డొంక వెంకటరమణ, జరజాపు రామారావు, చిలక రాము, తోనంగి నందివాడు ఉన్నారు.

బిల్లుల చెల్లింపులో జాప్యం



ఎస్టీవోకు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

రణస్థలం: రణస్థలం సబ్‌ట్రెజరీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బిల్లులు చెల్లింపుల్లో ట్రెజరీ ఆధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ ఆరోపించారు. బిల్లుల జాప్యంపై యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్టీవో లిల్లీసోరెన్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించాలని నిరసన చేపట్టారు. సీనియర్ అకౌంటెంట్ బిల్లులు పాస్ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు.

కొన్ని నెలల ముందు పెట్టిన పొన్నాడ ఉన్నత పాఠశాల సిబ్బంది జీతం బిల్లు ఇప్పటికీ పాస్ కాలేదని దుయ్యబట్టారు. ఎస్టీవో లిల్లీసోరెన్ మాట్లాడుతూ.. రానున్న కాలంలో ఇటువంటి తప్పిదాలు జరగవని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బి.రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.నారాయణరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎల్.కోదండరామయ్య, జిల్లా నాయకులు డి.కోటేశ్వరరావు, టి.శంకరావు, డి.రామారావు ఉన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రామచంద్రరావు

జి.సిగడాం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రణస్థలం సీఐ రామచంద్రరావు సూచించారు. మండలంలోని పెంట గ్రామంలో యువకులు, గ్రామస్తులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అసాంఘిక కార్యకాలపాలు లేకుండా చూడాలని, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జి.సిగడాం ఎస్సై మధుసూదనరావు ఉన్నారు.

వివాహిత కిడ్నాప్!

శ్రీకాకుళం క్రైమ్ : ప్రేమించి చట్టపరంగా రిజిస్ట్రేషన్ వివాహం చేసుకున్న తన భార్యను అత్తింటి వారు బలవంతంగా తీసుకెళ్లిపోయారని ఓ వ్యక్తి ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. ఎస్ఐ కామేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని మంగువారితోటకు చెందిన జి.తేజేశ్వరరావు ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన వల్లంగి పల్లవిని ప్రేమించి ఈ నెల 14న రిజిస్ట్రేషన్ వివాహం చేసుకున్నాడు. కుమార్తె వివాహం నచ్చని పల్లవి తల్లి సుశీల తన బంధువులైన బొట్ట సాయి, సాధు ఉమ, పి.రమణ మరికొంతమందితో గుంపుగా ఆటోలో వచ్చి తేజేశ్వరరావును బెదిరించి పల్లవిని తీసుకెళ్లిపోయారు. దీనిపై శుక్రవారం తేజేశ్వరరావు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

యూజీసీ వర్చువల్ యోగా డే సెమినార్లో వీసీ

ఎచ్చెర్ల క్యాంపస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వర్చువల్‌గా ''దా సైన్స్ అండ్ ప్రార్టీస్ ఆఫ్ యోగా'' అంశంపై నిర్వహించిన వర్చువల్ సమావేశంలో బీఆర్ఏయూ వీసీ కె.ఆర్.రజనీ పాల్గొన్నారు. యూజీసీ చైర్మన్ ఎం.జగదీష్‌కుమార్ యోగా ప్రాధాన్యతపై ప్రసంగించారు. విద్యా సంస్థల్లో యోగాపై విస్తృత ప్రచారం, అమలు అవసరంగా చెప్పారు.

భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర సిరిజ్యోతి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలో ఉన్న బాలాత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీచక్ర రూపేన సిరిజ్యోతి పూజలు శుక్రవారం నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రంపై దీపాలు వెలిగించి పూజలు చేశారు.